క్లుప్తంగా

జవాన్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న స్నేహితులు

తాంసి: భారత సైన్యంలో విధులు నిర్వర్తిస్తూ.. మృతి చెందిన వీర జవాన్ దాసరి నవీన్ మూడో వర్ధంతిని పొన్నారి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జవాన్ నవీన్ విగ్రహం వద్ద ప్రాణదాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేశ్ పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నవీన్ తల్లిదండ్రులు దాసరి స్వామి, మిత్రులు దినేష్, కృష్ణ చైతన్య, ఉమేష్, మహేశ్, సాయిరాం, నగేశ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలి

బోథ్: మండలంలోని కైలాస్ టికిడి ఆలయానికి రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టాలని ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ కోరారు. గురువారం బోథ్ కు వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోలంకి రుక్మన్‌సింగ్, చిలుకూరి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీ ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బోథ్: బోథ్ నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగులు విద్యార్థుల కోసం లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థులు బోథ్ పట్టణంలో లైబ్రరీ లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక భారం మోయలేక కష్టాలు పడుతున్నారన్నారు.

నాణేల ప్రదర్శన

బోథ్: మండలంలోని సూర్యనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ విద్యార్థులకు వివిధ రకాల నాణేలను ప్రదర్శించారు. బ్రిటీషు కాలం నాటి నాణేలు, మొఘల్ కాలంలో, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు గల నాణేలను ప్రదర్శించి వివరించాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనురాధ, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



దంత పరీక్ష చేస్తున్న వైద్యులు

ఎదులాపురం: ఓరల్ హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో కేర్ డెంటల్, ఆర్కే డెంటల్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రగతి హైస్కూల్‌లో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యులు మహమ్మద్ సమియొద్దీన్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, బ్రషింగ్ టెక్నిక్స్, పుప్పి పళ్ల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దంత వైద్యులు రామకృష్ణారెడ్డి, సిరాజ్, అక్షిత, మహేక అగర్వాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొలకెత్తిన విత్తనాలు



మొలకెత్తిన కంది విత్తనాలు

జైనథ్: ఈఏడాది వానాకాలం సీజన్ కొంత ఆలస్యంగానే ప్రారంభమైంది. ప్రారంభంలో సరిపడ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తలేదు. అయితే గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో విత్తనాలు మొలకెత్తి పచ్చదనంతో దర్శనమిస్తున్నాయి. దీంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరికి జైలు శిక్ష

బోథ్: యాక్సిడెంట్ కేసులో బోథ్‌లోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి హుస్సేన్ ఇద్దరికి జైలు శిక్ష విధించారు. వాహనం నడిపి మృతికి కారణమైన ఒకరికి సంవత్సరం జైలు శిక్ష పడితే, మరొకరు లైసెన్స్ లేని వారికి వాహనం ఇవ్వడంతో వాహన యజమానికి సైతం జైలు శిక్షపడింది. 2019లో చౌహాన్ శ్రీనివాస్ అనే వ్యక్తి ఆటోను అజాగ్రత్తగా నడిపి, ఇచ్చోడ మండలంలోని ఆడెగామ గ్రామానికి చెందిన నల్ల తీగల కొండన్న అనే వ్యక్తి మృతికి కారణయ్యాడు.

అప్రమత్తత తప్పనిసరి..

- ప్రకటనలు నమ్మి మోసపోవద్దు
- మార్కెట్‌లో నకిలీ ఎరువులు, విత్తనాలు



ఫర్టిలైజర్స్ దుకాణం తనిఖీ చేస్తున్న అధికారులు

తలమడుగు: పొలం మీది.. కష్టం మీది.. ప్రతిఫలం కూడా మీకే దక్కాలి. మీరు పొలం దున్నుతున్నారు అంటే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కొనుగోళ్లలో ఎంత జాగ్రత్త పాటిస్తే అంత దిగుబడి వస్తుంది. మార్కెట్‌లోకి నకిలీ మందులు, నకిలీ విత్తనాలు, ఎరువులు లభిస్తున్నాయి. వర్షాకాలంలో పత్తి, కంది, మొక్కజొన్న, సోయాబిన్, ఇతర పంటలు కలుపుకొని మండలంలో 13 వేల ఎకరాలలో పంటలు సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో పాటు 100 ఎకరాలలో కూరగాయలు, ఇతర పంటలు సాగు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని రకాల పంటలకు 18వేల, 556 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అని గుర్తించి, ప్రభుత్వానికి అధికారులు నివేదిక అందించారు. మండలంలో మొత్తం ఫర్టిలైజర్, పురుగుల మందుల, విత్తనాల దుకాణాలు దాదాపు 18 ఉన్నాయి.

విత్తనాలు, ఎరువుల ఎంపిక ఇలా..

- వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- బిల్లుపై నెంబర్, విత్తన రకం, కొనుగోలు తేదీ, డీలర్ సంతకం ఉండేలా చూసుకోవాలి.
- మొలకెత్తి, పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వ్యవసాయాధికారులను సంప్రదించాలి.
- బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు ఉంచుకోవాలి.
- అధికారులు, శాస్త్రవేత్తలు సూచనల మేరకు పురుగుల మందులు వాడాలి.
- నిల్వ ఉంచిన మందులను వాడొద్దు, లైసెన్స్ ఉన్న దుకాణంలోనే కొనుగోలు చేయాలి.
- పురుగుల మందు డబ్బులపై చక్రపు ఆకారంలో పురుగుస్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగులు గుర్తుంటాయి.
- మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులను మాత్రమే వాడాలి.
- ఒకవేళ చేతి కుట్టుతో ఉంటే సీసం ఉందో లేదో చూసుకోవాలి.
- కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి.
- నాణ్యతపై అనుమానాలు ఉంటే వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలి.

కల్తీ ఎరువును గుర్తించడం ఇలా..

- యూరియా, కాల్షియం, అమ్మోనియం, నైట్రేట్ వంటి ఎరువులు గుళికల రూపంలో ఉంటాయి. ఎరువులు ఇసుక రేణువుల రూపంలో పొటాష్, సూపర్ ఫాస్పేట్ పౌడర్ రూపంలో ఉంటాయి.
- ఐదు మిల్లీమీటర్ల నీటిలో చెంచా ఎరువును వేసి బాగా కలపాలి. ఇది స్వచ్ఛమైన ద్రావణంగా తయారైతే నాణ్యమైన ఎరువుగా గుర్తించవచ్చు. యూరియాను ఒక చెంచాను ఐదు మిల్లీలీటర్ల పరిశుభ్రమైన నీటిలో వేసి బాగా కలిపితే అడుగున మట్టి చేరితే కల్తీగా ఉన్నట్లు గుర్తించాలి. ఇలాంటి మెలకువలు పాటిస్తే రైతులు మోసపోకుండా ఉంటారని అధికారులు చెబుతున్నారు.

అవగాహన కల్పించాలి



ఎరువులు, విత్తనాలు, మందుల ఎంపికలో రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించాలి. రైతులు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉంది. సీజన్ సమయంలో మాత్రమే అధికారులు దుకాణాలను తనిఖీ చేసి, మిగతా సమయంలో పట్టించుకోవడంతో ఫర్టిలైజర్ షాపు యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

– పసుపుల సునీల్, రైతు, ఖోడద్

జాగ్రత్తలు పాటించాలి

నాసిరకం విత్తనాలు కొనుగోలు చేస్తే పంట ఎదుగుదల లేక రైతు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. ఎరువులు, విత్తనాలు కొనుగోళ్ల సమయంలో జాగ్రత్త తప్పనిసరిగా పాటించాలి. మాయమాటలతో వ్యాపారుల మాటలు నమ్మి మోసపోవద్దు. తక్కువ ధరకే వస్తున్నాయంటే అందులో కచ్చితంగా మోసం ఉంటుంది.

– ఏవో మహేందర్

గ్రామాల అభివృద్ధికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్: బోథ్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాలకు రూ.2కోట్ల నిధులతో నిర్మించిన బీటీరోడ్డు, వంతెన ప్రారంభించారు. ఇచ్చోడ, సొనాల ఆర్అండ్‌బీ రోడ్డులో కొలారి వద్ద రూ.2.50 కోట్ల నిధులతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్అండ్‌బీ డీఈ సునీల్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, తహసీల్దార్ శంకర్, ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న యాదవ్, గజానంద్, కానిందే రాజారాం, గజ్జయ్య, చిల్కూరి భూమన్న పాల్గొన్నారు.

రోడ్డు పరిశీలన

బోథ్: సొనాల గ్రామ బైపాస్‌లో కోతకు గురైన రోడ్డును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం పరిశీలించారు. రోడ్డు కోతకు గురికావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రోడ్డు మరమ్మతుల కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

బోథ్: నియోజకవర్గ కేంద్రమైన బోథ్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 109 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కంద్ర వాగుపై వంతెనను పూర్తి చేస్తామన్నారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనా లను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, తహసీల్దార్ సుభాష్ చందర్, తోహేర్ బిన్ సలాం, మహేందర్, నారాయణ రెడ్డి, రుక్మన్‌సింగ్, శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

ఇచ్చోడ: కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిదని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇచ్చోడ, సిరికొండ మండలాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈపథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకొని లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, తహశీల్దార్ తుకారాం, డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

తలమడుగు: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపడుతున్న ఆదర్శ అమ్మ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రావు, ఉపాధ్యాయుల వినోద్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం స్వామి, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి



డ్రెయినేజీ శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో

ఇచ్చోడ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంప్‌లో రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో బోరుబావుల నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఆహార పదార్థాలపై ఈగలు వా లకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, ఏఎస్ఎం విజయ పాల్గొన్నారు.

నేరడిగొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. గురువారం మండలంలోని లింగట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం కావడంతో పారిశుధ్యం లోపించకుండా చూడాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. రోడ్లపై చెత్తాచెదారం పడేయకుండా చూడాలని సూచించారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

జైనథ్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్లు నైనత, సుచల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దోమల వలన వచ్చే రోగాలు, దోమల నివారణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. గ్రామాల్లోని క్రమం తప్పకుండా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో దిలీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిగిని వరకు బస్సు నడుపుతాం

బోథ్: మూడు రోజుల్లో బోథ్ మండల కేంద్రం నుంచి మర్లపెల్లి మీదుగా నిగిని గ్రామం వరకు బస్సును నడుపుతామని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక యువకుడు ఎండీ సజ్జనార్‌కు ఎక్స్‌లో పోస్టుపెట్టాడు. దీనికి స్పందించిన అధికారులు బస్సు సౌకర్యం కల్పిస్తామని సమాధానం ఇచ్చారు. అయితే తమ గ్రామాలకు త్వరగా బస్సును నడిపించాలని మర్లపెల్లితో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నీట్ రద్దు చేయాలని నిరసన



నిరసన చేపడుతున్న కమిటీ సభ్యులు

కైలాస్‌నగర్: నీట్ పరీక్ష, ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నీట్, యూజీసీ, నెట్ పరీక్షల్లో అవకతవకలకు జరిగాయని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీలకు అప్పగించాలని పేర్కొన్నారు. పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సుప్రీం కోర్టు జడ్జి ఆధ్వర్యంలో జుడీషియల్ కమిటీ వేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పండరిపురానికి పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

బేల: మండల కేంద్రంలోని విఠల్ రుక్మబాయి ఆలయం నుంచి భక్తులు గురువారం మహారాష్ట్రలోని పండరిపురానికి పాదయాత్రగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, పల్లకి ఊరేగించారు. ప్రధాన శిష్య బృందం మాట్లాడుతూ ఏటా వర్షాలు పుష్కలంగా కురియాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఈ పాదయాత్ర చేపట్టి, వచ్చే ఏకాదశికి పండరిపురంకు చేరుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తాంసి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో గట్టి పోటీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, కొడిమెల దేవారెడ్డి, నరేశ్‌యాదవ్, సుదర్శన్, వెంకట్ రెడ్డి, అమర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వేధింపులు సరికాదు



మాట్లాడుతున్న సంతోశ్

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్ కాలనీలో ఇస్త్రిరి దుకాణం నిర్వహిస్తున్న గంగసరపు రమేశ్‌ను ఓ డాక్టర్ వేధింపులకు గురి చేయడం సరికాదని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సంతోశ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. రమేశ్ గత 30 సంవత్సరాలుగా అదే స్థలంలో ఇస్త్రిరి దుకాణం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అయితే ఇటీవల అతని దుకాణం పక్క స్థలాన్ని కొనుగోలు చేసిన ఓ వైద్యుడు సంబంధిత స్థలాన్ని ఖాళీ చేయమని మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడన్నారు. కులవృత్తినే జీవనాధారంగా చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్న వ్యక్తిపై బెదిరింపులకు దిగడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వినోద్, శ్రీనివాస్, ప్రకాష్, విటల్, అశోక్, రమేశ్, భూమన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

ఇద్దరికి జరిమానా

కైలాస్‌నగర్: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళను గాయపర్చిన కేసులో ఇద్దరికి పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చినట్లు లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. 11 ఫిబ్రవరి 2017న ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన భార్యభర్తలు వెంకన్న–శ్రీదేవిలు రాత్రి 11గంటల ప్రాంతంలో దస్నాపూర్ బ్రిడ్జి వద్ద నడుచుకుంటూ.. వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనం (ఏపీ01జీ 1378)పై అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన న్యూహౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన రాపాని పోశెట్టి, లాండసాంగ్వికి చెందిన నరేశ్‌లు వారిని ఢీకొట్టారు. దీంతో శ్రీదేవి తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై మావల పోలీసులకు ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై ఎల్.రాజు వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ మేరకు జడ్జి తీర్పునిచ్చినట్లు ఆయన లైజన్ అధికారి వివరించారు.

ఒకరి రిమాండ్

ఎదులాపురం: పట్టణానికి చెందిన ఆపిల్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ యజమాని జాహెద్‌ను గురువారం రిమాండ్ చేసినట్లు టుటౌస్ పోలీసులు తెలిపారు. రాబరీకి గురైన మొబైల్‌ను కొనుగోలు చేసినందుకు రిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మొబైల్ యజమానులు చోరీ చేసిన ఫోన్లు కొనుగోలు చేయవద్దని సూచించారు.

నులిపురుగుల నివారణకు 'అల్బెండజోల్'



అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి

బేల: నులిపురుగుల నివారణకు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయాలని బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నులిపురుగులు ఉంటే విద్యార్థులకు పోషకాహార లోపం, రక్తహీనత ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరామ్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరడిగొండ: పిల్లలను నులిపురుగుల నుంచి సంరక్షించాల్సిన బాధ్యత పోషకులపై ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో హరికుమార్ గౌడ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రెయిన్‌బో, సెయింట్ మేరీ.శిశుమందిర్, శ్రీసేవా పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మాత్రలు వేస్తే పోషకాహార లోపం, రక్తహీనత సమస్యలు లేకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంనరేశ్, ప్రధానోపాధ్యాయులు కొప్పుల ప్రకాష్, మీన, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: మావల మండలం బట్టిసావర్‌గాం పరిధిలోని సర్వే నెంబర్ 72/3లో గల అసైన్డ్ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షిని కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేసిన ఈ స్థలానికి అప్పటి ఆర్డీవో జారీ చేసిన నో అబ్జెక్షన్ సరిఫికెట్‌ను అప్పటి జాయింట్ కలెక్టర్ రద్దు చేశారని కలెక్టర్‌కు తెలిపారు. అయినా.. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కై ఆర్డీవో ఇచ్చిన ఎన్ఓసీ ఆధారంగా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కవాతు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మల్లేశ్ మాదిగ

ఎదులాపురం: వరంగల్ జిల్లా కేంద్రంలో జూలై 7న నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం ఆవిర్భవించి జూలై 7వ తేదీతో 30 ఏళ్లు పూర్తవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఆత్మగౌరవ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాదిగ ఉపకులాలు అన్ని గ్రామాల్లో ఈనెల 5న జెండా ఆవిష్కరణ చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కూడల స్వామి, బాలాజీ, రాంప్రసాద్, రవి అశోక్, రాజు, పరశురాం, దీపక్ పాల్గొన్నారు.

సన్మానం

బోథ్: సొనాల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్ శర్మకు సీని యర మేనేజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా మాహార్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లే భీంరావు శాలువాతో సత్కరించారు. గ్రామ ప్రజలకు, రైతులకు సహరించారని కొనియాడారు. ఆయన వెంట ఐకేపీ ఏపీయం మాధవ్, పీఏవో మండల కార్యదర్శి పవార్ శ్యామ్‌రావు, తదితరులు ఉన్నారు.